ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 04.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణి కాలరీస్ కే కేటాయించాలని, హైదరాబాద్‌లో ఐఐఎం, ఐటీఐఆర్ మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు విజ్ఞప్తి చేశారు.
2. నీతి ఆయోగ్ ఈ రోజు నుండి సెప్టెంబర్ 30 వరకు మూడు నెలలు దేశంలోని స్ఫూర్తిదాయక జిల్లాలు, బ్లాకుల్లో సంపూర్ణత అభియాన్ ప్రారంభించింది.
3. రాష్ట్ర మంత్రివర్గాన్ని విస్తరించేందుకు అనుమతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీని ప్రాధేయపడాల్సిన అవసరం ఏం ఉందని బీజేపీ సీనియర్ నేత ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు.
4. గోదావరి నదిపై నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ చెక్కుచెదరకుండా, సురక్షితంగా ఉందని, కొత్త సమస్యలేమీ కనిపించలేదని మేడిగడ్డ బ్యారేజీ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి తెలిపారు.

----------------------------

**CM-MODI**

సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి

నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ఈ మధ్యాహ్నం ప్రధానమంత్రిని కలిసిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై చర్చించామని తెలిపారు. హైదరాబాద్‌లో ఐఐఎం మంజూరు చేయాలని, ఐటీఐఆర్ పునరుద్ధరించాలని ప్రధానమంత్రిని కోరామన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన అన్ని జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రానికి 24 నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారన్నారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ లో తెలంగాణను చేర్చాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ కింద తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి కింద రాష్ట్రానికి రావాల్సిన 18 వందల కోట్లు విడుదల చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు.

**PN**

---------------------------------

**SAMPOORNATHA**

నీతి ఆయోగ్ ఈ రోజు నుండి సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల సంపూర్ణత అభియాన్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది దేశంలోని స్ఫూర్తిదాయక జిల్లాలు, బ్లాకుల్లో ఆరు సంపూర్ణ నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి నిరంతర కృషిని చేపట్టింది. 112 స్ఫూర్తిదాయక జిల్లాలు, 500 స్ఫూర్తిదాయక బ్లాకుల్లో నిర్దేశిత ఆరు అంశాల్లో ప్రతి ఒక్కదానిని సాధించడానికి ప్రయత్నిస్తారు. మొదటి

త్రైమాసికంలో బ్లాక్ లో ప్రసవ సంరక్షణ కోసం నమోదు చేసుకున్న గర్భిణీ స్త్రీలు, మధుమేహ నిర్ధారణ పరీక్షలు చేసిన వారి శాతం, బ్లాక్‌లో రక్త పరీక్షలు చేసిన వ్యక్తుల శాతం, ఐసిడిఎస్ కార్యక్రమం కింద క్రమం తప్పకుండ పౌష్ఠిక ఆహారం తీసుకుంటున్న గర్భిణీల శాతం, భూసార కార్డుల శాతం, స్వయం సహాయక బృందాల శాతం ప్రాధాన్యత అంశాలుగా ఉన్నాయి. జిల్లాలు లేదా బ్లాక్‌లు ఈ ఆరు అంశాల్లో పరిపూర్ణత సాధించడానికి మూడు నెలల కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తాయి. జిల్లాలు లేదా బ్లాక్‌లు ప్రతి నెల ఈ అంశాల్లో సాదించిన పురోగతిని పరిశీలిస్తాయి. ఆయా ఆంశాల్లో అవగాహన కల్పించడం, మార్పు చేర్పులను అమలు చేస్తాయి. జిల్లా అధికారులు క్షేత్ర పర్యటనలు జరుపుతారు. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, నారాయణ పేట్, గద్వాల జిల్లాలు ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి ఎంపికయ్యాయి.

**NSD**

-----------------------------------

**బీజేపీ సీనియర్ నేత ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్**

రాష్ట్ర మంత్రివర్గాన్ని విస్తరించేందుకు అనుమతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రాధేయపడాల్సిన అవసరం ఏం ఉందని బీజేపీ సీనియర్ నేత ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్ ఈరోజు ఆ పార్టీ  ప్రశ్నించారు. బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ప్రభాకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాజ్యాంగ పరంగా ముఖ్యమంత్రికి ఉన్న అధికారాల విషయంలో ద్వంద్వ

ప్రమాణాలను పాటిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది రేవంత్ రెడ్డా లేక కాంగ్రెస్ పార్టీ అధిష్టానమా అని ప్రశ్నించారు.

**PN**

---------------------------

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా కోదాడ మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 20 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కోదాడ పట్టణ ప్రజలు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చే పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు మంత్రి తెలిపారు. కోదాడను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని మంత్రి చెప్పారు.

**పీటీసీ, సూర్యాపేట**

-----------------------------

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లాలో మంత్రి - కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ రోజు పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మంత్రి జిల్లాలో 100 శాతం జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని, 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు

జరిగాయని చెప్పారు.  హైదరాబాద్ నుండి భువనగిరి వరకు ఎక్స్ప్రెస్ హైవే రోడ్డు ఏర్పాటు చేస్తామని తెలిపారు.  యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు.

**పీటీసీ, యాదాద్రి**

-----------------------------------

**TUMMALA**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు - ఈరోజు ఎల్‌బి స్టేడియం వద్ద వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి - కార్యాలయంలో తక్కువగా ఉన్న సిబ్బంది హాజరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.  మంత్రి పర్యటన సమయంలో కార్యాలయంలో కొంతమంది సిబ్బంది మాత్రమే ఉండడంతో ఆశ్చర్యానికి గురయ్యారు.  రేపటి నుంచి సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని, లేని పక్షంలో శాఖాపరంగా చర్యలు తీసుకుంటాని హెచ్చరించారు. సిబ్బంది హాజరు తీరును పరిశీలించి నివేదిక అందజేయాలని వ్యవసాయ సంచాలకులను మంత్రి ఆదేశించారు.

**పీటీసీ, హైదరాబాద్**

--------------------

**BANDH**

నీట్ యుజి అండర్ గ్రాడ్యుయేట్ సెట్ పరీక్షలు నిర్వహించడంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విఫలమైందని ఆరోపిస్తూ.... ఈరోజు అఖిల పక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో విద్యా సంస్థల బంద్ కు

పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాల నుంచి మిశ్రమ స్పందన లభించింది. కొన్ని పాఠశాలలో మాత్రం పని చేశాయి. విద్యార్థి సంఘాలైన NSUI, SFI, AISF, PDSU, VJS, DYFI, AIYF, PYL, PYC, YJS, AIPSU లు ఈ బంద్ కు పిలుపునిచ్చాయి.

**PN**

-----------------------------

**MEDIGADDA**

గోదావరి నదిపై నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ చెక్కుచెదరకుండా, సురక్షితంగా ఉందని, కొత్త సమస్యలేమీ కనిపించలేదని, బ్యారేజీలో మరోసారి పైర్లు మునిగిపోయాయన్న వదంతుల నేపథ్యంలో స్పష్టత వచ్చిందని మేడిగడ్డ బ్యారేజీ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ (సీఈ) సుధాకర్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో  కీలకమైన బ్యారేజీకి – గోదావరి, దాని ఉపనది ప్రాణహిత నుండి దాదాపు 14 వ ల క్యూసెక్కుల నీరు వస్తోందని,  నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ - సిఫారసు మేరకు అన్ని గేట్లను పూర్తిగా తెరిచి ఉంచారు.  పనులు జరుగుతున్న దృష్ట్యా కాఫర్‌డ్యామ్‌ను ఇప్పటివరకు తొలగించలేదు.  బ్యారేజీలోని ఏడవ బ్లాక్‌లో మళ్లీ కొత్త సమస్యలేమి తలెత్తలేదని బ్యారేజీ నిర్మాణాలన్నీ చెక్కుచెదరకుండా ఉన్నాయని చీఫ్ ఇంజనీర్ స్పష్టం చేశారు.  అధికారులు బృందం ఒకటి - ఈ ఉదయం బ్యారేజీని, దాని 85 గేట్లను పరిశీలించింది.

PTC

-------------------------

**BJYM**

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ 'హిందూ వ్యతిరేక' వ్యాఖ్యలు చేశారంటూ నిరసన వ్యక్తం చేస్తున్న బీజేవైఎం నాయకులను, కార్యకర్తలను పోలీసులు ఈ రోజు నాంపల్లిలో అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలో పాల్గొన్న సందర్భంగా సోమవారం లోక్‌సభలో రాహుల్ గాంధీ తన ప్రసంగంలో చేసిన వ్యాఖ్యలపై భారతీయ జనతా యువమోర్చా నిరసనకు పిలుపునిచ్చింది. నాంపల్లిలోని బీజేపీ కార్యాలయం వద్దకు చేరుకున్న బీజేవైఎం కార్యకర్తలు గాంధీభవన్‌కు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆందోళనకారులు కాంగ్రెస్ నాయకుడికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ ర్యాలీకి అనుమతి లేకపోవడంతో పోలీసులు నిరసనకారులను అడ్డుకున్నారు.

**IANS**

----------------------------------

**ఎస్పీ కిరణ్ కారే**

భూపాలపల్లి జిల్లాలోని యువత గంజాయి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దంటూ జిల్లా ఎస్పీ కిరణ్ కారె విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని యువతకు గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇప్పటికే కేసుల పాలైనవారు మళ్ళీ గంజాయి సేవిస్తే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఎవరైనా గంజాయి రవాణా చేసినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కిరణ్ కారే కోరారు.

PTC

-------------------------

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి ఘనంగా నివాళులర్పించారు. పేదలకు భూమి కోసం, భుక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమరయ్య అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

PTC

---

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 4th JULY, 2024**
**SDP : HR** **PAGE NO: 01**

**MET:** Chief Minister Revanth Reddy called on Prime Minister Narendra Modi in New Delhi today and discussed various issues related to the state, official sources said. Deputy Chief Minister Bhatti Vikramarka Mallu accompanied Revanth Reddy during the meeting. This was the first meeting between Prime Minister Narendra Modi and Chief Minister Revanth Reddy after former was sworn in as the prime minister. Earlier in the day, Revanth Reddy also met Union Home Minister Amit Shah and deliberated on matters related to the State.PN 7

**DRUGS:** Telangana police here today said severe punishment would be given if pub or bar owners' encourage drugs or marijuana to customers. In a tweet, Director-General of Police Ravi Gupta said punishments are very severe if pub or bar owners promote drugs and marijuana. The State police is determined to prevent